# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 247 | వరంగల్ | మంగళవారం, 30 జూన్ 2026 | పేజీలు : 02


## వరంగల్ సీపీగా శ్వేత



**పాలకుర్తి వాణి, హనుమకొండ:** రాష్ట్రవ్యాప్తంగా ఐపీఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గా పనిచేస్తున్న సన్ ప్రీత్ సింగ్ సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో 2012 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్. శ్వేతను వరంగల్ కొత్త సీపీగా నియమించారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్ విధులు నిర్వహిస్తున్నారు.



# యువత అండగా ఉంటాం..

- ఉపాధి కల్పనే తమ లక్ష్యం
- మెగా జాబ్ మేళాలో ఎంపికైన యువతకు ఆఫర్ లెటర్ల పంపిణీ
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి





**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలలో ఎంపికైన అభ్యర్థులకు సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆఫర్ లెటర్లను ఘనంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, చైర్పర్సన్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపికైన యువతకు వారి చేతుల మీదుగా ఆఫర్ లెటర్లను అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఇటువంటి మెగా జాబ్ మేళాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగం అనేది ఒక వ్యక్తి జీవితాన్నే కాకుండా మొత్తం కుటుంబ భవిష్యత్తును మార్చే శక్తిని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఉద్యోగాలు సాధించిన ప్రతి యువకుడు తన ప్రతిభతో సంస్థలో మంచి గుర్తింపు తెచ్చుకుని, మరెంతో మందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందన్నారు. సుమారు 2,500 మంది యువత పాల్గొనగా, 38 ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేశాయని తెలిపారు. ఇప్పటికే పలువురు ఉద్యోగాల్లో చేరగా, ధ్రువపత్రాల పరిశీలన పూర్తయిన అభ్యర్థులకు నేడు ఆఫర్ లెటర్లు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.యువతకు ఉద్యోగాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున మెగా జాబ్ మేళాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ట్రస్ట్ కృషి కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఆఫర్ లెటర్లు అందుకున్న యువత తమకు ఉద్యోగ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి, ట్రస్ట్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ నాయక్, వీరమనేని యాకాంతరావు, అందే య్యాకయ్య, గడ్డం యాక సోమయ్య, మేడారపు సుధాకర్,ఎండి.మదార్ , జలగం కుమార్, పులి గణేష్ గౌడ్, లోనే శ్రీనివాస్, గాదె పాక భాస్కర్, దామోదర్ రెడ్డి, పన్నీర్ వెంకన్న, స్వరూప, ట్రస్ట్ సభ్యులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, ఎంపికైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్ట్ లక్ష్మణ్ కుటుంబానికి
# అండగా ఉంటాం

- టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- తక్షణ సహాయం కింద రూ.30 వేలు అందజేత

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మిత్రుడు రాపోలు లక్ష్మణ్ ఇటీవల అకాల మరణం చెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, చైర్పర్సన్ శ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత రాపోలు లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. లక్ష్మణ్ లేని లోటు ఎప్పటికీ తీర్చలేనిదేనని, అయితే వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అంతేకాకుండా, కుటుంబానికి తక్షణ అవసరాల నిమిత్తం రూ.30,000 రూ, ఆర్థిక సహాయాన్ని అందజేసి, వారి పిల్లల చదువు, భవిష్యత్తు విషయంలో తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.ఈ మానవతా స్పందనతో ఝాన్సీ రాజేందర్ రెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకోవడంతో పాటు, కష్టకాలంలో కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలవడం అందరి హృదయాలను కదిలించింది. వారి వెంట కాంగ్రెస్ నాయకులు వీరమనేని యాకాంతరావు, పన్నీర్ వెంకన్న, గడ్డం యాక సోమయ్య, నూనె శ్రీనివాస్, మేడారపు సుధాకర్, ఎండి మదర్, జలగం కుమార్, దామోదర్ రెడ్డి, స్వరూప పాల్గొన్నారు.







# సినీ నటుడు సుమన్ గౌడ్‌కు మోకుదెబ్బ నాయకుల ఘన సన్మానం

**నల్లబెల్లి శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో సత్కారం**



**పాలకుర్తి వాణి, నల్లబెల్లి :** ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ డైరెక్టర్, సినీ నటుడు తల్వార్ సుమన్ గౌడ్‌కు గౌడ జనహక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి దర్శనం కోసం వచ్చారు. ఈ నేపథ్యంలో సుమన్ గౌడ్‌ను మోకుదెబ్బ నాయకులు,నల్లబెల్లి గ్రామ గౌడ సంఘం సభ్యులు శాలువా,బొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌడ జనహక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు గొపగాని వెంకటేష్ గౌడ్,నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సాధానందం గౌడ్, నల్లబెల్లి మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షుడు తడుక కొము రయ్య గౌడ్, చెన్నారావు పేటకు చెందిన గోడిశాల మల్లయ్య గౌడ్, శనిగరం సర్పంచ్ ఊటుకూరి అశోక్ గౌడ్ తో పాటు పలువురు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 'గాంధీ నాయక్ నోరు అదుపులో పెట్టుకో..'

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** రాజకీయాల్లోకి రాకముందే కోట్లాది రూపాయలు సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధిలో భాగస్వామ్యమై ఎనలేని సేవా కార్యక్రమాలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాన్ల ఝాన్సీ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు గాంధీ నాయక్ లేదని యువజన కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు దారావత్ రాజేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, మాజీ ఈజీఎస్ డైరెక్టర్ అందేయాకయ్య అన్నారు. సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు స్థాయిని మరిచి విమర్శలు చేస్తే గాంధీ నాయక్ కు తగిన గుణపాఠం చెప్తామని అన్నారు.కనీసం సొంత గ్రామంలో గ్రామ పంచాయతీని గెలిపించుకోలేని నువ్వు ఎనలేని ప్రజాదారణ కలిగిన ఝాన్సీ రెడ్డిని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ను అభివృద్ధిలో ప్రగతి పథంలో పయనింపజేస్తున్న ఝాన్సీ రెడ్డి పై విమర్శించే నైతిక హక్కు నీకు లేదని తెలిపారు. ఓటు హక్కు పై సమగ్ర అవగాహన కలిగిన ఝాన్సీ రెడ్డి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణలో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు కోల్పోకుండా జాగ్రత్త పడాలని సూచిస్తే నీకు వచ్చిన నొప్పి ఏంటో అర్థం కావడం లేదుని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు పై అవగాహన కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్లను చైతన్యం చేయవచ్చు, అది చేతగాని సన్నాసివైన నువ్వు ఓటర్లను చైతన్య పరిస్థితి వెనుకునిచ్చిన సామాజిక చైతన్య వేత్త పై విమర్శలు చేయడం నీ దిగజారుడు దివాలా కోరు రాజకీయానికి నిదర్శనం. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి లేకుంటే తగిన బుద్ధి చెప్పి తీరుతమని రాజేష్,బిక్షపతి, యాకయ్యలు హెచ్చరించారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రభుత్వం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి భరోసా కల్పిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్ అన్నారు. జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జడల సంపత్, సప్న నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. కొత్త ఇంటిలో అడుగుపెట్టిన కుటుంబాలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.

## సంకల్పం సమ్మేళనంకువెళ్లిన బిజెపి శ్రేణులు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** బిజెపి పాలకుర్తి మండల అధ్యక్షులు మారం రవి కుమార్ ఆధ్వర్యంలో హన్మకొండ లో జరిగే బూత్ అధ్యక్షుల సంకల్ప సమ్మేళన సభకు పాలకుర్తి బిజెపి శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా st మోర్చా అధ్యక్షులు లకావత్ రవి,ధర్మిక సెల్ కన్వినర్ ఈర్ల రాజు, జిల్లా నాయకులు కడుదుల నిరంజన్,మండల ప్రధాన కార్యదర్శిలు పెనుగొండ సోమేశ్వర్,వేల్పుల దేవరాజు, మాజీ ఎంపీటీసీ దేవసాని కృపాకర్,సోషల్ మీడియా బానోత్ చందు నాయక్, ఇటుకల సోమాజి బొందుగుల కనకరాజు,చిక్కుడు అశోక్, మొగిలి వంశీ,గుగులోత్ రవీందర్,సిద్ధం కుమారుస్వామి, బెల్లి సతీష్, సుమన్, సుధాకర్, హరి, బూత్ అధ్యక్షులు, బిఎల్ఎ పాల్గొన్నారు.





## పాలకుర్తి ఉన్నత పాఠశాలను సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** విద్యార్థులు క్రమశిక్షణతో కూడి జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని 6 నుండి 10 తరగతుల లో విషయపరిజ్ఞానాన్ని బాగా సాధించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి స్థానిక పి.ఎం. జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానం వచ్చిన పదవ తరగతి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి నిర్దిష్ట ప్రణాళికను రూపొందించుకొని కృషి చేసినప్పుడు ఎంతటి లక్ష్యాన్నైనా సులభంగా సాధించుకోవచ్చు అని ఉద్బోధించారు.ఐఏఎస్ ఐపీఎస్ వంటి ఉన్నత స్థానాలు పొందాలంటే హైస్కూల్ స్థాయి నుండి లక్ష్యత్మకంగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్యాసాధనకు అనేక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి శోభారాణి, సీనియర్ ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్, ఉపాధ్యాయ బృందము నరసింహమూర్తి, బలరాం, అశోక్ కుమార్,రవి, మధు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది

**పాలకుర్తి వాణి, జనగామ :** ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, ఇందులో లభించే సంతృప్తి వెలకట్టలేమని, జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ నివాసి హన్మంతాపూర్ ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ దూడల రమేశ్ అన్నారు. ఆయన ఈ జూన్ నెల ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా గ్లోరి ఫంక్షన్ హాల్ లో జరిగిన అభినందన సభలో రమేశ్ మాట్లాడుతూ ప్రయోజకుడైన శిష్యుడు తారసపడి నమస్కారం చేసి పలుకరించినపుడు పొందే అనుభూతి అనిర్వచనీయం కనుక ఉపాధ్యాయ వృత్తి లో లభించే సంతృప్తి వెలకట్టలేమని అన్నారు. 36 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగి నర్మేట మండలం హన్మంతాపూర్ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా స్నేహితులు , బంధుమిత్రులు, పాఠశాల సిబ్బంది పక్షాన జనగామలో ఏర్పాటు చేసిన వీడ్కోలు అభినందన సభలో ఆయన ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ పి. విద్యావతి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో రమేశ్ మాట్లాడారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఎం. ఆయిలయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బంధుమిత్రులు కుర్రెముల యాదగిరి, అంకుశావళి, ఆర్. విజయ కుమార్, దూడల రాంసత్తయ్య, బూడిద గోపి, కన్న పరశురాములు, దూసరి కీర్తన, బత్తిని చొక్కయ్య, వి. వివేకానంద, వి. రాజేంద్రప్రసాద్, గోనే యాదగిరి, ఇ. ప్రతాప్ రెడ్డి, విజయ, శ్వేత, జ్యోతి, నల్లనాగుల రాజు, పండుగ రమేశ్, పబ్బ చంద్రశేఖర్, అల్లాడి ప్రభాకర్ రావు, నాగబండి రవీందర్, బోడిగే కృష్ణమూర్తి, సాగర్, రాజా సంపత్ గౌడ్, గూడ రాజాబోస్, దూపటి సోమయ్య ప్రసంగించారు. వీరితోపాటు పాల్గొన్న అభిమానులు శ్రేయోభిలాషులు రమేశ్ శోభారాణి దంపతులను ఘనంగా సన్మానించారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341